
దైవకృప, సత్యవేదమూ, కృష్ణవేణీ ముగ్గురూ మునిసి పాలిటీ ఎలిమెంటరీ స్కూళ్ల టీచర్లు. దైవకృప సత్య వేదమూ అదృష్టవంతులవటం చేతా ఆడవాళ్ళు అవటంచేతా వాళ్ళకు అనేక అవకాశాలు వున్నాయి.

పాడు బ్రాహ్మణ జన్మ ఎత్తిన కృష్ణవేణి పక్షవాతం తండ్రినీ, నీరసపు తల్లినీ గట్టిగా తుమ్మితే కూలిపోతుందని అనిపించే కొంపనూ అంటిపెట్టుకుని మధ్య తరగతి మర్యాదస్తుల సెంటి మెంటల్ వాన్సెన్సుతో, పవిత్రంగా బతుకుతున్నానని ఎంత తనని తను సరిపుచ్చుకోవాలని చూసినా తన తోటి యిద్దరు పంతులమ్మలనూ చూస్తే సహజంగా అసూయే కలుగుతోంది. దానికి కారణం ఆమె ఆలోచించదలుచుకోలేదు. ఆలోచించి ప్రయోజనమూ లేదు.



# లజ్జె చెడ్డె

లత



దైవకృప పిల్లలచేత వల్లింపచేస్తున్న ఎ బి సి డి కు ట్రాన్స్‌లేషనుచేస్తే ఎ బి సి డి లని దౌర్భాగ్యులైన పిల్లల కన్న కృష్ణవేణికే ముందుగా తెలుసు.

ఒక తడవ వుండపట్టలేక "నువ్వెం దుకు ఎ బి సి డి లను అంత ఘోరంగా చెపుతావు" అని అడిగింది కృష్ణవేణి.

ఆ ప్రశ్నకి మూతి గుండ్రంగా చుట్టి సన్నపాటి యీలవేసి "నువ్వు 'మైఫెయిర్ లేడీ' చూడలేదూ?" అంది దైవకృప.

కృష్ణవేణి ఆ సినిమా చూడలేదు. నిజా నికి ఈ మధ్య కాలంలో ఏ సినిమా చూడ లేదు.

దైవకృపకి కేదారేశ్వరపేటలో ఒక డాబా యిల్లూ, రైల్వేలో పనిచేసి రిటైర యిన వాళ్ళ నాన్న తాలూకు పెన్షనూ, వాళ్ళమ్మకున్న యకరం పొలంలోని వడ్లూ, అలనాడెప్పుడో వాళ్ళమ్మ యవ్వ నంలో చలాగ్గా సంపాదించిన నగలూ, భర్తకి వస్తున్న పాలఫ్యాక్టరీలో జీతమూ వగైరా మంచి ఆదాయమే వుంది.

ఆమెకు దిక్కుమాలిన చచ్చు సెంటి మెంట్లు లేకపోవటం వలన కావాలసినంత గాలి సంపాదనా వుంది.

సత్యవేదం భాషలో చెప్పాలంటే "నీ కేమే అయనగోరు అలవాటయినాక నీ పని మా బాగుండది" అని.

సత్యవేదం కూడా అందంగానే వుంటుంది. యిక్కడ అందమంటే లేత

దీపావళి శుభ సందర్భమున
మా శుభాకాంక్షలు!



శ్రీ శ్రీనివాసా
టెక్స్‌టైల్స్
పవరు పేట
ఏలూరు

2/10 నంబరు పురి నూలుతో నాణ్యమైన మడత మంచం గుడ్డలు, కుర్చీ గుడ్డలు,జాయింట్లు లేనివి తయారుచేయడం మా ప్రత్యేకత.

Phone : 790

దనం, సౌకుమార్యం సౌందర్యం లాటివి కావు. మోటుదనం,బూతులు మాట్లాడటం చేవాటుతనం మాత్రమే.

యిప్పుడు కృష్ణవేణి వాళ్ళిద్దరికీ పెద్ద సమస్య అయి కూర్చుంది. సత్యవేదం తాలూకు సొగసుకాడూ,దైవకృప తాలూకు యస్టీవోడూ,కృష్ణవేణిని చూసి మా మోజు పడి పోతున్నారు. వాళ్ళిద్దర్నీ నిలుపుకోవాలంటే కృష్ణవేణి దరిద్రాన్ని అవకాశంగా తీసుకుని ఆమెను కాస్త యవ్వారంలోకి దించాలి.

యివన్నీ చాలక వెనకబడిన కులాల మంత్రిగారు ముందువున్న కులం అమ్మాయిని సప్లయిచేస్తే ప్రమోషను యిస్తానన్నాడు. అప్పుడూ కృష్ణవేణి వీళ్ళిద్దరికీ కనిపించిన ఏకైక సాధనం.

అయితే కృష్ణవేణి కొరకరాని కొయ్య. స్కూలు విడిచిపెట్టి రెండు సినిమాలూ చూడదు, న్యూ ఇండియాలో మినపట్టు తిని టీ తాగదు. అందులో సగం వదిలి పెట్టి చెయ్యి కడుక్కోదు. కాంగ్రెసు మీటింగులకు రాదు. మహిళా విభాగపు మిగతా పంతులమ్మలతో కలవదు. యిట్టాంటి కృష్ణవేణిని తీసుకువెళ్ళి ముగ్గురికి నైవేద్యం పెట్టాల్సిన అత్యవసరం ఆ ఆడవాళ్ళిద్దరికి కలిగింది. సత్యవేదం పరిస్థితి వేరు. మినిష్టరు మా బావయ్యనీ, ఆ మినిష్టరు మా మావయ్యనీ. యింకోడు మా కజినని కుట్టు మిషన్లూ, లోన్లూ, మహిళామండలికి గ్రాంట్లూ యిప్పిస్తానని చెప్పి సంపాదిస్తూ వుంటుంది.

ఆమె మీదట దైవకృపది రైట్ రాయల్ వే."ఏదో ఉండదున్నది. పోయింది పోతది. బాంకులో దబ్బుంటే చెక్కుబుక్కు అదే వత్తది.ఆ దబ్బుమీద మనం ఎల్లా సంపాదించామని రాసివుండదు గదా. మా చార్లెస్ ఎదవ సచ్చినోడు చెప్పినట్టు దబ్బు డబ్బే.... దానికింద అంతా దిగదుడుపే. ముప్పియ్యారు తప్పులు చెయ్యి. గుడికెళ్ళి కన్పెస విచ్చెయి, తీరిపోద్ది. అసలు యీ దేశం వుందది చూడు పుట్టెర్రిబాగుల్ది. మనం చదవకపోయినా మార్కులేత్తది. పాసవకపోయినా డిగ్రీ యిత్తది. ఉద్యోగమంటావా అదే వత్తది తన్నుకుంటూ. మనం మా గొప్పోళ్ళం.

వుప్పుడు ఆ సంగతి వదిలేద్దాం. ఈ కృష్ణవేణి కన్నె మేరీ లాగా పతివ్రతనను కుంటా వుంది. లేపోతే సీతమ్మవారిలాగా సిందులేత్తవా. మొన్నచేల మా కజిను ఏసుపాదాన్ని పరిచయంచేస్తే అదు సేకొందు యివ్వబోయినాదు. యిది నమస్కారమండీ అని ఎల్లిపోనాది. ఆదెంత అవమానం పీలయినాదో ఏంటో, మొగం చిన్నపుచ్చుకున్నాదు. దీని సంగతి తేల్చకపోతే నా పేరు దైవకృపయే వినడ భీషణకంఖము దేవదత్తమే అన్నంత ప్రతిజ్ఞ పట్టింది దైవకృప.


సత్యవేదానికి కొంత భయం వేసింది. దైవకృప పక్కన లేకుండా వుంటే సత్యవేదం మదర్ థెరీసా అంత పవిత్రంగానే వుండేది. గతంలో తన తొలి యౌవ్వనపు మలిళదాల్లో సత్యవేదం ఒక బావనయ్యోరిని ప్రేమించింది కూడా ప్రయోజనం లేదని తెలిసి. ఆయన చూట్టానికి బాగా వుండేవాడు. కృష్ణఒడ్డున పీనుగుల్ని మోసినా.

తంటా ఎక్కడ వచ్చిందంటే యిత ర్తా ఏ విషయంలోనూ అభ్యంతరం లేకపోయినా బ్రాహ్మణ పైకి బ్రాహ్మడుగా వుండకపోతే పీనుగుల్ని మొయ్యనివ్వరు. ఆకలి ముందు ప్రేమ ఎంత అనుకున్నాడు ఆయన.

ఆయనకు అర్థంకాని ఏ మంత్రంలో కూడా ప్రేమకీ, కామానికీ భేదం లేదు. సత్యవేదం "మనం యిగాహం చేసుకుందామ"నే సరికి హడిలిపోయి మేనకా విశ్వామిత్రుడి బొమ్మలోని విశ్వామిత్రుడులా అడ్డం తిరిగిపోయాడు ఆయన. అక్కడితో ఆ కథ ముగిసినట్లే. యిప్పటి కొత్త కథ ఏమిటంటే దైవకృప పుణ్యమా అని సత్యవేదం పాపం అనేది లేదని తెలుసుకుంది. అందుకని సుఖపడటానికి అవసరమైన దబ్బు ఏ విధంగా, ఎలా సంపాదించినా తప్పులేదనే నిర్ణయానికివచ్చింది.

ఇప్పుడు అంతరాంతరాల్లో ఆమెకు తెలియకుండానే కృష్ణవేణి అంటే అభిమానమూ జలసీకూడా వుంది. అది చెపితే దైవకృప ఎక్కడ చంపేస్తుందో అని పైకి మాత్రం చెప్పదు.

"మరిప్పుడు ఏంసేదామంటావ్?" అంది సత్యవేదం.




"ఎట్టయినా లాక్కెల్లి మీ బావగోరికి అప్పసెప్పాల" అంది దైవకృప.

స్కూలు విడిచిపెట్టగనే తిన్నగా ఎల్లి పోతది గదా. ఏటి దారి?" అని విచారం వెలిబుచ్చింది సత్యవేదం.

"పునే సత్తి నీకు బుర్రలేదే. దానికి మద్దెన డబ్బుకి మాలావు యాతనగుండది. అల్లియ్య అమె భాషలో నాన్నగోరు సావకూ బతకడు. అల్లమ్మ వీరనంగా వున్నా మా నక్కగా వుంటది.దేముడిచ్చిన అందము ఎందుకే. ఈ శరీరంలో ఆకలి పెట్టిన దేముడు ఈ శరీరంతో నే సంపాంచుకోండని చెప్పినాడు గదా...."

"ఎక్కడ?"

"నువ్వు నోర్మూయహ. ఏదాల్లో సెప్పి నాడు. నేను సదివినాను. సరా. ఇప్పుడు మునలమ్మ- అదే కృష్ణవేణి తల్లి మా అమ్మలాగే వుంటే యియ్యాల సుఖపడేటి ఓళ్ళు గదా. ఆ మాటకొత్తే నిన్ను పెళ్ళి చేసుకోవన్నాడే అదు రైటంటాను. అది వల్ల నువ్విప్పుడు బాగుపడ్డావు. సరే అదలాగుణ్ణియి. నే సెప్పినట్టు యినుకో. నువ్వంటే కూత్తంత నమ్మకమే కృష్ణ వేణికి. దాన్నెలగయినా మీ బావ దగ్గరకు కొట్టుకురా. ఆ తరువాత అదే చూసు కుంటాడు. ఒక తడవ పిలక రుసి మరిగి నాక అదే తిరుగుద్ది. అయినా ఈ పతి వ్రత మూలంగా మనం సత్తన్నాము సలు గురు నోళ్ళలో పడి. దీని సెడిపేదే సెడి పేది ఎల్లుండి మీ బావ వత్తాడ న్నవు గదా. అప్పుడు కొట్టుకురా. రాటీ తాగి ఎల్దాం" అని సకల విధాలా సత్యవేదానికి హితబోధ చేసింది దైవకృప.

సత్యవేదం కూడా ఆలోచన్లో పడ్డది. బావ దగ్గరికి దీన్నట్టుకుపోతే తన కన్ని విధాలా లాభం. హెడ్డు మిస్ట్రెస్‌ని చేసినా చేత్తాడు. ఎనకబడ్డ కులాల్లో నుంచి నువ్వు యం యల్ ఏ.గా నిలబడాలే సత్తెవేదామా అన్నాడు కిందటి నెల. తనకి పెర పెర లాడిందిగాని బయమేసి నామినేట్ చెయ్య మని పిటీసను ఎట్టుకుంది. అది కవిత్వం రాసేటివోల్లకూ ఆర్టిస్టులకూ,గాయొల్లకూ పరిమితమంట. అయినా సూద్దారిఅన్నాడు. ఇప్పుడు దీన్ని తీసికెత్తే తను అయిగా కౌన్సిల్లో కూకోవొచ్చు. అందరిల్లానే నాలుగురాళ్ళు ఎనకేసుకోవచ్చు. కనక ఎట్టాగయినా దీన్ని కొట్టుకెల్లాల్సిందే అనే నిర్ణయానికి వచ్చింది సత్యవేదం.

ఆ ప్రయత్నంలో ఎ.సి సినిమా ఛాన్సు వదులుకుని కృష్ణవేణి యింటికి బయలుదేరింది. ఆ యిల్లు సత్యనారాయణ పురం ప్రాంతంలో వున్న ఒక అతి బీద కొంప. ఆ యింట్లోవున్న ముగ్గురు వ్యక్తులూ గట్టిగా నడవటానికి, మాట్లాడ టానికి భయపడ్తారు కొంప కూల్తుందనే భయంతో. అది కృష్ణవేణి తాత ఎలాగో అతుకులుపెట్టి తయారుచేశాడు. అయన దస్తావేజులు రాసేవాట్ట. ఏమైతేనేం ఆ యింట్లో మూడు తరాలనుంచి కడుపునిండా అన్నం తిన్న సూచనలు కనిపించవు. అట్టడుగు ఆర్థికవ్యవస్థ వారిది. ప్రభుత్వం కొన్ని కులాలు వెనకబడ్డయ్యాని ఆ కులా లకే ప్రత్యేకత యివ్వడంతో చదువుతప్ప మరేం చేతగాని ఒకప్పుడు గురుత్వం వహించిన బ్రాహ్మణ కులం చాలా దయ నీయంగా,శోచనీయంగా వుందనేచెప్పాలి. భారత దేశంలో చాలామంది మేధావులు ఏకనామకల్లీ బాక్‌వర్డ్సుకి సహాయంచెయ్యా లని అంటున్నా ఎవరూ వినిపించుకోని దురదృష్టంవల్ల చాలామంది అన్ని కులా ల్లోనూ అత్యంత దయనీయంగా జీవితం గడుపుతున్నారు. కులవ్యవస్థ అవసరం లేదనే హేతువాదులూ, వగైరా ప్రభుత్వం కులమేమిటని అడిగి కొన్ని కులాలకి తన వరద హస్తం అందించటం మీద పట్టించు కోవటంలేదు. ఏమైతేనేం కృష్ణవేణి అంద మైన పరమ దరిద్రురాలు.

ఆమె రక్తనాళాల్లో సరిపడ్డ ఆహారమే వుంటే మహర్షుల రక్తమే తీవ్రంగా ప్రవహిస్తూ వుండి వుండేది. కాని ఆమెకు రక్తం లేదు. పాలిపోయి వుంది. మూడు తరాల నుంచి ఆహార లోపం వల్లనే ఆ యింట్లోవాళ్ళు చనిపోతున్నారు తప్ప- యితర్రా రోగమేమీ లేదు. కృష్ణవేణి తండ్రికి పక్షవాతం వచ్చింది కూడా ఆహారం లేకనే.

అలాటి కృష్ణవేణి యింటికి సత్యవేదం వచ్చింది. సత్యవేదం సహజంగానే లావాటి మనిషి. ఆ పైన హైహీల్సు వేస్తుంది. నల్లటి రంగు మీద పసుపు పచ్చ బూరెల మూతుళ్ళ ప్రింటు చేసిన చీర కట్టుకుని వుంది. సినిమాల్లో శివుడి జటాజూటంలాగా నడినెత్తిన చుట్ట చుట్టింది. సంపూర్ణమైన ఆహారం వల్లా తీరుకున్న కోరికలవల్లా ఆమె నిర్భయంగా నడుస్తుంది. ఆమె వెనకాల ప్రభుత్వం వుంది మరి.

కృష్ణవేణి వాకిట్లో నుంచి నిసత్య వేదం వంక సూటిగా చూసింది. అంత వరకూ రోడ్డు రోలరులాగా వస్తున్న సత్యవేదం నడక జోరు తగ్గించి "హాయ్" అంది.

"రా.యిలా వచ్చేవేమిటి? కూర్చో" అంది పెచ్చులూడిపోయిన అరుగు వంక చూపిస్తూ.

ఆ అరుగుమీద తన సీటుని ఆనిం చటం ఆ అరుక్కిచాలాగౌరవం అన్నట్లు గొప్పగా కూర్చుంది సత్యవేదం.

"నీకు కాఫీ యిద్దామన్నా మా యింట్లో నీళ్ళుకూడా లేవు. కారణం పంపు

దూరం కనక" అంది కృష్ణవేణి తన దరిద్రాన్ని ఏ మాత్రం దాచుకోకుండా.

సత్యవేదం కృష్ణవేణి వంక పరిశీలనగా చూసింది. బిళ్ళో కృష్ణవేణి వేరు ఈ యింట్లో కృష్ణవేణి వేరు. ఈ కృష్ణవేణి ఒక్క నవ్వు నవ్వితే వజ్రాలూ, వైడూర్యాలూ రాల్తాయన్నట్లుంది. తిండి లేకపోతే ఏం. ఆ నవ్వు చూస్తూ కూకోవచ్చు.

"అది కాదు కిష్నా. నీకు ప్రమోషను కోసం మా బావతో చెప్పాననన్నాను కాదూ. అదొత్తానన్నాడు ఎల్లుండి. అది మొహాన అప్లికేసను కొట్టేత్తే నీ బాధ్యత అయిపోద్ది.తరువాత నేను చూసుకుంటా" అంది సత్యవేదం బిగపట్టుకుని.

కృష్ణవేణి నవ్వి "నా కులం నీకు తెలుసుగా సత్యవేదం. మాకు ఎట్లాటి అవకాశాలూ రావు" అంది.

"పెదాన మంత్రి మీ బాంబర్లేనాయె. కానా మంది ముఖ్యమంత్రులు మీ బాంబర్లేనంట. మీ కులానికి ఏటొచ్చినాది. యింకా మేము ఏడవాల?" అంది సత్యవేదం.

శ్రీమతి ఇందిరా గాంధీ వెనకబడ్డ వాళ్ళకు సహాయం చెయ్యాలనే సత్సంకల్పంతో వుందేమో కాని, ఆ వెనకబడ్డ కులాలవాళ్ళెవ్వరూ ఆమె బ్రాహ్మణి కాన్ని మర్చిపోలేదని బహుశా ఆమెకు తెలిసి వుండదేమో అనుకుంది కృష్ణవేణి. వెంటనే ఆమెకు తన పరిస్థితి జ్ఞాపకం వచ్చింది. రేపటి నుంచి యింట్లో ఏ వస్తువూ వుండదు తల్లి ఆ నీరసంతోనే చాట అప్పులకు బయలుదేరి చివాట్లు తింటూ తనకూ, తన తండ్రికి ఏదో విధంగా పెట్టి తను తినక నీరసం తెచ్చుకుంటుంది. తనకొచ్చే జీతంలో ఎక్కువ భాగం చక్రవడ్డీలకు పోతుంది. ఈ పరిస్థితుల్లో మరొక వంద రూపాయలు తనకి ఆదాయముంటే కొంచెం వూపిరి పీల్చుకోవచ్చు అని వూహించి.

"మీ బావ ఎప్పుడు వస్తాడన్నావు సత్యవేదం?" అంది.

"ఎల్లుండి యీపాలికల్లా వత్తాడు. ఆడి సెల్లెలుందిలే. అక్కడే దిగుతాడంట యీపాలి కనక జనం అట్టేమంది వుండరు. మనపని అయిపోతాది. ఆడు మంత్రి అయినాక చులాగ్గా కోటి రూపాయలు సంపాదించినాడంట. మా వాళ్ళలో పుట్టవలసినవాడు కాదనుకో. గొప్పింటాడు లాగుంటాడు" అంది మంత్రి బావ భజన ప్రారంభిస్తూ సత్యవేదం.

కృష్ణవేణికి తన తండ్రి ఎప్పుడూ అనే 'శుచీనాం శ్రీమతాంగే' అనే శ్లోకం జ్ఞాపకం వచ్చింది.

అదృష్టాలు తారుమారు అవుతున్న వేళ అలాటి శ్లోకాలకు విలువ లేదేమో అనుకుని "అలాగే వస్తాను సత్యవేదం" అంది.

"మరయితే ఈ ముప్పయి రూపాయలు నీదగ్గరుంచు. నువ్వు సొగ్గానే వుంటావుగాని కాస్త చుభ్రంగా రా. నువ్వడిగినప్పుడు నేను లేదన్నందుకు నువ్వు నన్ను చమించాల. ఆ డెలాగైనా మంత్రికదా. అడికాడికి కాస్త నీటుగా ఎల్లాలి" అని లేచింది సత్యవేదం.

నీటు మాట దేవుడెరుగు నాన్నకు మందులకైనా డబ్బు దొరికింది అనుకుంది కృషవేణి మనసులో. పైకి అలాగేనని తల వూపింది.

కర్మసాక్షి అయిన సూర్యభగవానుడు మరునాడు వుదయించి మూడోనాడు ఉదయించే సరికి సత్యవేదం కృష్ణవేణి కోసం యింటికి వచ్చింది చామంతి పూలదండ పట్టుకుని.

కృష్ణవేణి జుట్టు చాలా అందంగా వుంటుంది. ఆ వొక్క చామంతి పూలే ఆమెకు ఎంతో అందాన్ని యిచ్చినాయి. ఏ భయం లేకుండా గుండె నిండా ఆశ నింపుకుని సత్యవేదం వెంట బయల్దేరింది కృష్ణవేణి.

ఆమె ఎవరినీ భాగ్యవంతుణ్ణి ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని అనుకోటం లేదు. ఆ వయస్సులో వుండే యువతులకు సహజమైన ఏ కలలూ ఆమె కనటం లేదు. అసలామెకు కలలే లేవు-కలత నిద్ర తప్ప

యింకొక్క వంద రూపాయిలు వస్తే ....వస్తే.... ఈ ఆలోచనల్లో పడిన కృష్ణవేణి మంత్రిగారు బసచేసిన యింటివద్దకు వచ్చే వరకు సత్యవేదంతో మాట్లాడనే లేదు.

సత్యవేదం పరిస్థితి అలా లేదు. ఈ ఎదవ నంజ దైవకృప మాటల్తో కాన్పిల్లో


జీవన సరళిలో మూలావసరమైన వస్త్రోత్పత్తిని చేపట్టి ప్రజా జీవనావసరములను తీర్చాలన్న ఉద్దేశంతో నాణ్యమైన, చిరకాలమైన మన్నికనిచ్చే అత్యుత్తమ వస్త్రాలను తయారు చేయుచున్నాము.





మా ఉత్పత్తులలో ప్రఖ్యాతి గాంచిన శిల్కు షర్టింగు శుద్ధ ఖద్దరు దోవతులు, టవళ్ళు వగైరాలు నేటి మేటి సంపదగా వుంటున్నాయి.

దీపావళి శుభాకాంక్షలతో!

గంజికుంట రామమూర్తి
మాన్యుఫాక్చరర్

గంజికుంట టెక్స్టైల్ ఇండస్ట్రియల్
6/454 సిద్దవటం రోడ్డు,
కడప-516 002

(ఆం. ప్ర.)




కూర్చోవాలనే ఆరాటంతో కృష్ణవేణిని తీసుకొస్తోందే కాని ఆమెకు అంతరాంతరాల్లో ఆరాటంగానే వుంది. చెమటలు పట్టిపోతున్నాయి. గుళ్ళో కొవ్వొత్తిలాటి యీపిల్లని పందిముందుకు తోస్తున్నానా అని బాధ కలిగింది. అయినా కౌన్సిలూ అక్కడ పెద్ద పెద్దల్లతో తను కలిసి తిరగటం దానికి తన బావ రికమండేసను కావాల్సి రావటం దానికోసం యీ కొవ్వొత్తిని కరగించక తప్పదనుకుంది. యిహ గుళ్ళో దేముడా- ఆడు అట్టా ఏల్లాడుతూనే వుంటాడు అనుకుని రిక్షావాడికి డబ్బులిచ్చి "యిహ దిగు కిస్నా" అంది.

కృష్ణవేణి దిగి ఆ యింటి వంక పరీక్షగా చూసింది. మంత్రిగారి చెల్లెలు యిల్లే యింత అందంగా వుంటే.... సరే ఎవరి ఖర్మ వారిది ఎవరి అదృష్టం వారిది అని చుట్టూ చూసింది. చుట్టూ అన్నీ గుడిసెలే.

"సత్యం మీ బావ మీ వాళ్ళకు ఏమీ సహాయం చెయ్యడా?" అంది.

"ఆడు ఏంసేత్తాడు. ఎంత మందికని సేత్తాడు. సేత్తేమటుకు యీళ్ళు బాగుపడి సత్తారా. అయినా ఆడు ప్రయోజనం లేకుండా ఏమీ సెయ్యడు. దానికేంగాని లోపలికెల్దాంపద. కూసేపు కూకోవాల్సొస్తే యాసనుకోటోక."

"చ.ఛ పనిమీద వచ్చిన వాళ్ళం కూర్చోవలసి వుంటే కూర్చుంటాం ఏమనుకుంటాం." అంది కృష్ణవేణి.

యిద్దరూ లోపలికి వెళ్ళారు. మధ్య హాల్లో జీసస్ యీ పాపాల్ని చూడలేక తల వేళ్ళాడేసి సిలువ మీద వున్నాడు. ఒక విధంగా తనని తానే శిక్షించుకుంటున్నాడు.

ప్రాచ్య దేశీయుడైన ఆ మహామహుడు యీ అన్యాయాలను చూడలేకా, చూడకుండా వుండలేకా అర్థ నిమీలిత నేత్రుడై వున్నాడు.

కృష్ణవేణి జీసస్ బొమ్మవంక చూట్టం చూసిన సత్యవేదం "మా బావ ఎంత ఈశ్వరసోమివారి బక్తుడు. కారణం ఏమిటంటే కిష్టియన్లు ఎనకబడ్డ వోళ్ళు కాదుగదా, అందుకని ఆడు యిందువునని సెప్పుకుంటాడు. సర్లే కూకో." అంది ఒక సోఫా చూపిస్తూ.

ఆ హాల్లో ప్లాస్టిక్ పళ్ళు పెట్టిన ట్రే ప్లాస్టిక్ పూలు పెట్టిన ఫ్లవరువాజులూ, గుమ్మాలకు తెరలూ పైన తిరుగుతున్న ఫానూ ఆ యింటి యిల్లాలి అభిరుచిని చెప్పకయే చెప్పుతున్నది.

యింతలో లోపల నుంచి దైవకృప బయటకు వచ్చింది.

"హలో కిష్టవేణీ ఏందో పని మీద వచ్చినట్టుండావే. నక్కని తొక్కొచ్చావు. పెమోసను విషయమేనా. లోపల ఎవరూ లేరు. ఎల్లెల్లు మాకంటే నీకు డిగ్రి ఎక్కువే గదా." అని కృష్ణవేణిని లోపలకు పంపించింది.

కృష్ణవేణి లోపలకు వెళ్ళడం చూసి సత్యవేదం, దైవకృప సాభిప్రాయంగా చూసుకున్నారు. దైవకృప సత్యవేదం పక్క కూర్చుంటూ "మనోడు గట్టోడేలే యీ సిలక సిక్కినట్లే." అన్నది. ఆ మాట పూర్తికాక మునుపే కొందరు పెద్దమనుషులు ఆ హాల్లో ప్రవేశించారు. ఆ పైన వాళ్ళు మాట్లాడుకోటానికి అవకాశం చిక్కలేదు అది చాలక స్టూడెంట్సు కొంతమంది బయట నుంచుని కబుర్లు చెప్పుకోటం చూసి గతుక్కుమన్నారు ఆ యిద్దరూ.

ఒక అరగంట గడిచేసరికి లోపల ఏమయిందో తెలియదుగాని చిరిగిన రవికతో, లాగబడిన చీరతో, విరబోసుకున్న జుట్టుతో ఆ వున్న కొంచెం రక్తం పొంగి ప్రవహించటంతో భయంకరంగా బయటకు వచ్చింది కృష్ణవేణి.

వస్తూనే సత్యవేదాన్ని, దైవకృపనీ పెడీ పెడీ వాయించి "రాస్కెల్సు మీరు నన్ను మోసగించి తీసుకువచ్చి అవమానం చేయిస్తారా? దేవుడుండబట్టి తప్పించుకున్నాను." అంటూనే అక్కడున్న ఫ్లవరువాజుపెట్టి వాళ్ళను కొట్టబోయింది.

యీ గలభాకి బయటవున్న స్టూడెంట్సు లోపలకు వచ్చారు. పెద్ద మనుషులు విభ్రాంతులై కూర్చున్నా స్టూడెంట్సుకి ఏం జరిగిందో అర్థమయిపోయింది. అందులో కొందరు కృష్ణవేణిని ఎరుగున్నవాళ్ళు వున్నారు. కొందరు సత్యవేదాన్నీ దైవకృపనీ కూడా ఎరుగున్న వాళ్ళు వున్నారు. అన్యాయాన్ని సహించలేని వారి యువక రక్తం ఒక్కతడవ తిరగబడింది. అందులో ఒకరు కృష్ణవేణి చేతిలోని ఫ్లవరు వాజు తీసుకుని యధాస్థానంలో పెట్టాడు. మిగతావాళ్ళు ఆడవాళ్ళని కూడా చూడకుండా సత్యవేదాన్ని, దైవకృపనీ నాలుగు వాయించి మంత్రిగారి కోసం లోపలకు వెళ్ళారు కాని- లోపల మంత్రిగారు లేరు.

మరునాడు పేపర్లో 'హరిజన స్త్రీలపై సవర్ణుల అత్యాచారం' అంటూ ప్రముఖంగా పడ్డది. కృష్ణవేణి అది చూసి నిట్టూర్చింది. పక్క గదిలోంచి ఎబ్బెపెడ్డె అనే అక్షరాలు ఒత్తి పలుకుతోంది దైవకృప.

డిసీజ్ అవరిండియా.

యీ తడవ పిల్లలు ఎబ్బెచెడే అంటున్నారు.